## 18న రైల్వే మ్యూజియంలోకి ఉచిత ప్రవేశం

కాచిగూడ, ఏప్రిల్ 15: రైల్వే ప్రాచీన వారసత్వాన్ని విద్యార్థులకు, ప్రయాణికులకు తెలియజేయడానికి రైల్వే సంస్థ కృషి చేస్తుందని కాచిగూడ రైల్వే స్టేషన్ డైరెక్టర్ కె.బాలాజీ అన్నారు. మంగళవారం విలేకరులతో డైరెక్టర్ బాలాజీ మాట్లాడుతూ.. ఈనెల 18న నగరంలోని పాఠశాలలు, కళాశాల విద్యార్థులు, రైల్వే ప్రయాణికులు కాచిగూడ రైల్వే స్టేషన్ లోని ప్రాచీన వారసత్వ మ్యూజియం సందర్శనకు ఉచితంగా ప్రవేశాన్ని కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మ్యూజియంలో 1916 నుంచి రైల్వేలో ఉన్న రైల్వే ఇంజిన్లు, స్టీమ్ ఇంజిన్లు, టైపు రైటర్లు, టెలిఫోన్లు, పాతకాలపు కమ్యూనికేషన్ పరికరాలను నేరుగా సందర్శించి వాటి పనితీరును తెలుసుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## దొరికిన బంగారం చైన్ పోలీసులకు అప్పగింత



మౌనికను సత్కరిస్తున్న మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్

వెంగళరావునగర్, ఏప్రిల్ 15: దొరికిన బంగారాన్ని పోలీసులకు అప్పగించింది ఆ యువతి. అమీర్‌పేట్ భారత్ పెట్రోల్ బంకులో మహబూబాబాద్‌కు చెందిన బి.మౌనిక (26) మూడున్నరేళ్లుగా పెట్రోల్‌బంకులో సేల్స్‌గర్ల్‌గా పనిచేస్తూ యూసుఫ్‌గూడలో నివాసం ఉంటుంది. సోమవారం ఉదయం అమీర్‌పేట్ సారథి స్టూడియో ఎదురుగా ఉన్న భారత్ పెట్రోల్ బంకులో విధులు నిర్వహిస్తుండగా పెట్రోల్ బంకు ఆవరణలో 12 గ్రాముల బంగారు చైన్ కనిపించింది. ఆ చైన్‌ను చూసిన ఆమె అదేరోజు రాత్రి మధురానగర్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కు అప్పగించింది. ఆ యువతి నిజాయితీని ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మెచ్చుకుని ఆమెను శాలువాతో సత్కరించి ప్రశంసించారు.

# సమస్యలపై అవగాహనలేని రాష్ట్ర ప్రభుత్వం

- రజతోత్సవ సభకు భారీగా తరలిరావాలి
- సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి

మణికొండ/బండ్లగూడ, ఏప్రిల్ 15 : బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించి 25 ఏండ్లు పూర్తిచేసుకుంటున్న సందర్భంగా అధిష్ఠానం నిర్వహిస్తున్న రజతోత్సవ వేడుకలను ఈ నెల 27న వరంగల్ జిల్లా హనుమకొండ ఎల్కతుర్తిలో నిర్వహించతలపెట్టిన విషయం తెలిసిందే. కాగా ఈ మహాసభకు గులాబీ శ్రేణులు, అభిమానులు, ఉద్యమకారులంతా రాజేంద్రనగర్ నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలంటూ మంగళవారం మణికొండలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి పిలుపునిచ్చారు. మణికొండ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రధాన కూడళ్లల్లో గులాబీ జెండాలను ఎగురవేయాలని సూచించారు. ప్రతి వాడ నుంచి వేలాది మంది తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నరేందర్, శ్రీకాంత్, అందె లక్ష్మణ్‌రావు, మాల్యాద్రినాయుడు, మహిళా విభాగం అధ్యక్షురాలు రూపారెడ్డి, నాయకులు శ్రీకాంత్,రమేశ్,విఠల్, రవికాంత్,ధన్‌రాజ్ పాల్గొన్నారు.



బండ్లగూడలో బీఆర్ఎస్ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతున్న రాజేంద్రనగర్ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి, పాల్గొన్న పార్టీ నాయకులు

### బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

మైలార్‌దేవ్‌పలి: వరంగల్‌లో ఈ నెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ బీఆర్ఎస్ బహిరంగ సభకు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్.వెంకటేష్ అధ్యక్షతన మంగళవారం సాయంత్రం బాబుల్‌రెడ్డినగర్‌లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్తీక్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసే విధంగా ప్రజలను చైతన్యవంతులను చేయాలని పార్టీ శ్రేణులకు సూచించారు. ప్రజలను కలుస్తూ బహిరంగ సభకు తరలి వచ్చేటట్లు చూడాలని పార్టీ నాయకులకు సూచించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కార్తీక్‌రెడ్డి



పార్టీ నాయకులతో...

### బీఆర్ఎస్ సభకు భారీ ఎత్తున తరలిరావాలి

వరంగల్లో ఈ నెల 27న బీఆర్ఎస్ పార్టీ 25 ఏండ్ల వేడుకలకు బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి భారీ ఎత్తున తరలిరావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి పేర్కొన్నారు. బండ్లగూడలో బీఆర్ఎస్ అధ్యక్షుడు రావులకోళ్ల నాగరాజు పార్టీ నాయకులతో ఏర్పాటు చేసిన సమావేశానికి కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంలో 25 ఏళ్లలో ప్రపంచ స్థాయిలో రికార్డు సాధించిందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ ప్రజల సమస్యలను గాలికి వదిలేశారన్నారు. హిమాయత్ సాగర్ నుంచి మంచి నీళ్లు అందిస్తామని కోట్ల రూపాయలు వెచ్చించి మంచినీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినా కలుషిత నీరే వస్తుందన్నారు. కార్పొరేషన్ పరిధిలో మంచి నీళ్లు లేక ప్రజలు అల్లాడిపోతున్నారన్నారు. వెంటనే ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రవీందర్ రెడ్డి, రాముడు యాదవ్, నారాయణ, రవి, కీర్తి ,మహేష్, సుధాకర్ గౌడ్ , వెంకటేశ్, చంద్రశేఖర్, మల్లీశ్వరి, మాధవి, మల్లేష్, శాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణ భవనం సీజ్

బండ్లగూడ, ఏప్రిల్ 15: అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టౌన్ ప్లానింగ్ అధికారి వాణి పేర్కొన్నారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీఅండ్‌టీ కాలనీలో ఓ వ్యక్తి స్టీల్ ప్లస్ 2 భవన నిర్మాణానికి అనుమతులు తీసుకొని ఐదు అంతస్తుల నిర్మాణం చేపడుతున్నారు. స్థానికులు ఇచ్చిన ఫిర్యాదుతో టౌన్ ప్లానింగ్ అధికారిని వాణి అక్కడికి చేరుకొని అక్రమ నిర్మాణ భవనంను పరిశీలించి సీజ్ చేశారు.

ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలో అక్రమ నిర్మాణదారులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైనా అక్రమ నిర్మాణాలు చేపడితే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు.



పీ అండ్ టీ కాలనీలో అక్రమ నిర్మాణాన్ని సీజ్ చేస్తున్న టౌన్ ప్లానింగ్ సిబ్బంది



## పేరిణి నాట్యంలో ఉచిత శిక్షణ

*బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో ప్రారంభించనున్న పేరిణి నాట్యం శిక్షణ పోస్టర్‌ను ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మంగళవారం ఆవిష్కరించారు. ఈ శిక్షణా శిబిరం తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పేరిణి నాట్య శిక్షణా శిబిరం జిల్లా పరిషత్ పాఠశాల హైదర్షాకోట్, కాళీ మందిర్ ప్రాథమిక పాఠశాలలో 40 రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శ్రీనాథ్‌రెడ్డి తదితరులు ఉన్నారు. – బండ్లగూడ, ఏప్రిల్ 15*



*ప్రమాణ స్వీకారం: హైదరాబాద్ వైశ్య యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం హిమాయత్‌నగర్‌లోని ఓ హోటల్లో జరిగింది. ప్రతినిధులు కేపీసీ అనిల్ కుమార్,పొద్దుటూరి రాజేశ్వరరావు హాజరై నూతన కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. నగర అధ్యక్షుడిగా సముద్రాల దేవేం దర్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, కోశాధికారిగా వంశీ, ఉపాధ్యక్షులుగా నాగార్జున, ఉదయ్, భాస్కర్, నరేష్ గుప్త, కార్యదర్శులుగా సంతోష్ సముద్రాల, వంశీ, శివ, సహాయ కోశాధికారి కార్తీక్ అమరధిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సముద్రాల దేవేం దర్ మాట్లాడుతూ అసోసియేషన్‌ను బలోపేతం చేసి సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు.– హిమాయత్ నగర్*

## ఫుడ్ బాస్కెట్స్, దుస్తులు పంపిణీ



*ప్లాన్ ఇండియా ఉదారంగా సేవానిరతితో టీబీ రోగులకు ఫుడ్ బాస్కెట్స్, దుస్తులను మంగళవారం పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర టీబీ.జాయింట్ డైరెక్టర్ డాక్టర్ రాజేశం మాట్లాడుతూ.. ఎర్రగడ్డలోని ప్రభుత్వ టీబీ దవాఖానతో పాటు కింగ్‌కోఠి, మలక్ పేట్, ఉస్మానియా, దూద్‌బౌలి, డబీర్ పురా, ముషీరాబాద్ లోని దవాఖానల్లో చికిత్స పొందుతున్న వారికి ఫుడ్ బాస్కెట్స్, దుస్తులను ఉచితంగా అందజేశామని పేర్కొన్నారు. హైదరాబాద్ జిల్లా టీబీ. కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ చల్లాదేవి, ప్లాన్ ఇండియా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, వైద్యులు పాల్గొన్నారు.– వెంగళరావునగర్*

## బీసీఏ కోర్సుల పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీసీఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కోర్సు రెండో సెమిస్టర్ మెయిన్, బ్యాక్ లాగ్, మొదటి సెమిస్టర్ బ్యాక్ లాగ్ పరీక్షలను వచ్చే నెల 1 నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

# జాతీయ సార్వత్రిక సమ్మెకు సిద్ధం కావాలి




హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నరసింహ

హిమాయత్ నగర్,ఏప్రిల్15: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ దేశ వ్యాప్తంగా మే 20న జరిగే సార్వత్రిక సమ్మెకు కార్మికులు సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి ఎం.నరసింహ పిలుపు నిచ్చారు. మంగళవారం హిమాయత్ నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో నగర కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలో అధికారంలో ఉన్న మోదీ ప్రభుత్వం పదేండ్లుగా కార్మికులను భానిసత్వంలోకి నెట్టి వేసేందుకు కుట్రలు చేస్తుందని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకొచ్చి కేంద్రం కార్మికులను తీరని అన్యాయం చేస్తుందని మండి పడ్డారు. ఈ నెల 19న కోఠిలో, మే 6న సికింద్రాబాద్‌లో,మే 10న అమీర్‌పేట ప్రాంతాల్లో కరపత్రాలను పంపిణీ చేయను న్నట్లు తెలిపారు. మే 13న లేబర్ కార్యాలయం ముందు ధర్నా, 18న నగరంలో బైక్ ర్యాలీలు చేసి, 20న ఇందిరాపార్క్ వద్ద జరిగే భారీ బహిరంగ సభలో కార్మిక వర్గం అధిక సంఖ్యల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నగర ప్రధాన కార్యదర్శి కమతం యాదగిరి, సీఐటీయూ నగర అధ్యక్షుడు జె.కుమారస్వామి, టీయూసీఐ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.ఎల్.పద్మ, ఐఎఫ్‌టీయూ నగర నేతలు అరుణ, శివ బాబు, పలు కార్మిక సంఘాల నేతలు భరత్, రత్నం, పి.వెంకట య్య, బి.కిషన్, అజయ్‌బాబు పాల్గొన్నారు.

# చెరువులో మురుగునీరు కలువకుండా..

## కొత్వాల్‌గూడ వద్ద సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్



కొత్వాల్‌గూడ వద్ద సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్

శంషాబాద్ రూరల్, ఏప్రిల్ 15: రాజేంద్రనగర్ నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నట్లు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ తెలిపారు. మంగళవారం శంషాబాద్ మున్సిపాలిటీలోని కొత్వాల్ గూడ హిమాయత్‌సాగర్ చెరువులో మురుగు నీరు కలిసే ప్రదేశం(వద్ద) కొత్వాల్‌గూడ వద్ద ట్రీట్మెంట్ ప్లాంటు పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ..శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇండ్ల నుంచి వచ్చే మురుగునీరు నేరుగా హిమాయత్‌సాగర్ చెరువులోకి వెళ్లకుండా కొత్వాల్‌గూడ వద్ద హెచ్ఎండబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో రూ.21. 86 కోట్ల నిధులతో 2.30 ఎకరాల విస్తీర్ణం లో రోజుకు 6మిలియన్ లీటర్ల సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంటు నిర్మాణం చేసి మురుగునీరును శుద్ధిచేసి చెరువులోకి పంపిస్తామని తెలిపారు. హైదరాబాద్ నగరంలో ఇలాంటి ప్లాంట్లుఎంతోఉపయోగపడుతున్నాయని గుర్తు చేశారు. దీంతో పాటు మొయినాబాద్ మండలంలోని నాగిరెడ్డిగూడ,హిమాయాత్‌నగర్, శంకర్‌పల్లి మండలంలోని జనవాడ వద్ద సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్లు నిర్మాణం చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో శంషాబాద్ మాజీ సర్పంచ్ గణేష్‌గుప్త, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ బండిగోపాల్,మాజీ కౌన్సిలర్ మేకల వెంకటేశ్,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వెంకటేశ్‌గౌడ్, మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజేష్‌గౌడ్, మురళీయాదవ్, కృష్ణలతో పాటు హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

## జల్సాల కోసం సెల్‌ఫోన్స్ స్నాచింగ్

### నిందితుల అరెస్ట్

బంజారాహిల్స్: జల్సాల కోసం సెల్‌ఫోన్ స్నాచింగ్‌లకు పాల్పడుతున్న యువకుడితో పాటు మరో మైనర్‌ను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. వివరాల్లోకి వెళ్తే..బేగంపేట ప్రాంతంలో నివాసం ఉంటున్న ఎండీ. ఇస్మాయిల్(19) అనే యువకుడు కూలీ పనులు చేస్తుంటాడు. అదే ప్రాంతంలో నివాసం ఉంటున్న మైనర్(17)తో కలిసి శనివారం అర్ధరాత్రి పీకలదాకా మద్యం సేవించారు. జల్సాలకు అలవాటు పడిన వీరిద్దరూ స్కూటీపై జూబ్లీహిల్స్‌లోని వెంకటగిరి ప్రాంతానికి వచ్చారు. ఆదివారం తెల్లవారుజామున 5గంటల ప్రాంతంలో ఇందిరానగర్‌లో నివాసం ఉంటున్న సెక్యూరిటీ గార్డు నరేష్ రసాలీ(52) అనే వ్యక్తి రోడ్డుమీద ఒంటరిగా వెళ్తున్న విషయాన్ని గమనించి కాల్ చేసుకోవాలంటూ అతడివద్దనుంచి సెల్‌ఫోన్ తీసుకుని పారిపోయారు. ఈ మేరకు బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన జూబ్లీహిల్స్ క్రైం పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పా టు చేసి 24గంటల్లో నిందితులను పట్టుకున్నారు. వెంకటగిరిలో సెల్‌ఫోన్ చోరీ చేసిన తర్వాత ఇంటికి వెళ్లే క్రమంలో పంజాగుట్ట పీఎస్ పరిధిలో వాకింగ్ చేస్తున్న ఓ వ్యక్తివద్దనుంచి మరో సెల్‌ఫోన్ స్నాచింగ్ చేసినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు రిమాండ్‌కు తరలించారు.

## బీఈ కోర్సుల పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వివిధ బీఈ కోర్సుల పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్‌ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఈ (సీబీసీఎస్) ఏఐసీటీఈ కోర్సులు, బీఈ (నాన్ సీబీసీఎస్) కోర్సుల సెమిస్టర్ మెయిన్, బ్యాక్ లాగ్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓ యూ వెబ్సైట్ www. osmania. ac. in లో చూసుకోవాలని సూచించారు.

## పోషకాహారం తీసుకోవాలి

బన్సీలాల్‌పేట్: పోషక విలువలు కలిగిన చిరుధాన్యాలను ఆహారంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యంగా ఉండవచ్చని అంగన్‌వాడీ టీచర్లు అన్నారు. మంగళవారం బోయిగూడలోని సున్నం బట్టి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ పక్షోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తల్లులందరిని పిలిచి తక్కువ ఖర్చుతో రాగులు, సజ్జలు, కొర్రలు, సామలు, జొన్నలు లాంటి మిల్లెట్స్‌తో ఇంట్లోనే అధిక పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఎలా తయారు చేయాలో వివరించారు.


# దంత దవాఖాన కూల్చివేత

- న్యాయస్థానంలో కేసు వివాదంలో ఉండగా భవన యజమానినంటూ అరాచకం
- ఎస్.ఆర్.నగర్ పోలీసులకు ఫిర్యాదు చేసిన దంత వైద్యుడు

వెంగళరావునగర్ , ఏప్రిల్ 15 : న్యాయస్థానంలో కేసు వివాదంలో ఉన్న భవనంలోని దంత దవాఖానను అక్రమ చొరబాటుదారుడు దురాఘాతానికి పాల్పడ్డాడు. దవాఖాన గోడను కూల్చేశాడు. భవనానికి యజమాని తానేనంటూ రెచ్చిపోయి బెదిరింపులకు దిగాడు. దంత దవాఖానలో డెంటల్ కుర్చీలు, ల్యాప్‌టాప్‌లు, సోఫాలు, ఫర్నీచర్ తదితర సామగ్రిని అపహరించుకెళ్లాడు. సుమారు రూ.60 లక్షలు విలువైన సొత్తు నష్టపోయానంటూ బాధిత దంత వైద్యుడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు,ఎస్.ఆర్. నగర్ పోలీసులు కథనం ప్రకారం ఎస్.ఆర్.నగర్ రహదారి పక్కన ప్రభుత్వ దవాఖాన ఎదురుగా ఉన్న షాపింగ్ కాంప్లెక్స్‌లో 1998లో డాక్టర్ రామ్ ప్రసాద్ దుకాణాన్ని అద్దెకు తీసుకుని శ్రీ వెంకట రమణ డెంటల్ క్లీనిక్ పేరుతో దంత దవాఖానను నిర్వహిస్తున్నారు. ప్రతి రోజూ మాదిరిగానే మంగళవారం ఉదయం భార్య మంగాదేవితో కలిసి ఎస్.ఆర్.నగర్ లోని క్లీనిక్‌కు వచ్చారు. దంత దవాఖాన బోర్డు, సీసీ కెమెరాలు కనిపించకపోవడంతో డయల్ 100కు ఫోన్ చేశారు. పోలీసులతో కలిసి లోపలికి వెళ్లి చూడగా క్లీనిక్ గోడలు కూలగొట్టి ఉన్నాయి. క్లీనిక్‌లో ఉండే డెంటల్ కుర్చీలు , రెండు ల్యాప్‌టాప్, ఫ్రిజ్, సోఫాలు, ఫర్నీచర్ అంతా కనిపించకపోయేసరికి చోరీకి గురయ్యాయని గ్రహించారు. కొంత కాలంగా సర్దార్ చరణ్ సింగ్ అనే వ్యక్తి ఈ బిల్డింగ్ తాను కొన్నానని..ఖాళీ చేయాలని.. లేకుంటే చంపేస్తానంటూ బెదిరింపులకు గురి చేస్తున్నాడని.. అతనే దౌర్జన్యంతో దురాఘాతానికి పాల్పడ్డాడని ఆరోపించారు. న్యాయస్థానంలో తాను వేసిన కేసు పెండింగ్‌లో ఉండగా దుర్మార్గానికి ఒడిగట్టాడని వాపోయారు. తనకు న్యాయం చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్స్పెక్టర్ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు.



ధ్వంసమైన క్లీనిక్



న్యాయం చేయాలంటూ వేడుకుంటున్న డాక్టర్ రామ్ ప్రసాద్,భార్య మంగాదేవి

## పీజీ కోర్సుల వన్ టైం చాన్స్ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని పీజీ కోర్సుల వన్ టైం ఛాన్స్ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని పీజీ కోర్సుల అన్ని సెమిస్టర్ల వన్ టైం ఛాన్స్ బ్యాక్‌లాగ్ పరీక్షలను ఈ నెల 22వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు ప్రకటించారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్సైట్ లో చూసుకోవాలని సూచించారు.

## కంటోన్మెంట్ కు ప్రత్యేక నిధులు కేటాయించండి

బొల్లారం, ఏప్రిల్ 15: కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరుతూ మంగళవారం ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నియోజకవర్గంలో పెండింగ్లో ఉన్న సామాజిక భవన నిర్మాణాలను పూర్తి చేయాలని, అలాగే కొత్త నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు.

# పనులు సకాలంలో పూర్తి చేయాలి

## కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్

కుత్బుల్లాపూర్ : అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. మంగళవారం పేట్ బషీరాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జీహెచ్ఎంసీ కుత్బుల్లాపూర్, గాజుల రామారం సర్కిళ్లకు చెందిన ఇంజినీరింగ్ విభాగం అధికారులతో జీహెచ్ఎంసీ ఎంసీ పరిధిలోని ఎనిమిది డివిజన్లలో కొనసాగుతున్న పనులపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జంట సర్కిళ్ల పరిధిలో అన్ని డివిజన్లలో పెండింగ్ లో ఉన్న సీసీ రోడ్డు, ప్రహరీ నిర్మాణ పనులను చేపట్టేందుకు సర్కిల్ కు రూ.7 కోట్ల చొప్పున 14 కోట్లు మంజూరు అయ్యాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలనలో వేలకోట్ల రూపాయల నిధులు వెచ్చించి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని, ఇంకా అక్కడక్కడ మిగిలిపోయిన పనులను గుర్తించి వాటి పరిష్కారానికి ప్రణాళికలు రూపొందించి సమస్య పరిష్కారానికి కృషిచేయాలని తెలియజేశారు. సమావేశంలో ఇంజినీరింగ్ ఈఈలు లక్ష్మి, గణేశ్, డీఈ పాపమ్మ, శిరీష, రూపా దేవి, ఏఈలు కల్యాణ్, తిరుపతి, అనురాగ్, అశోక్, స్వాతి పాల్గొన్నారు.

### నీటిఇద్దడి ఏర్పడకుండా..

జంటసర్కిళ్ల పరిధిలోని వివిధ కాలనీల్లో తాగునీటి సరఫరా, నీటి లభ్యత, భూగర్భ డ్రైనేజీ పనులు, నూతన పైపులైన్ల నిర్మాణం వంటి వాటిపై జలమండలి అధికారులతో ఎమ్మెల్యే వివేకానంద్ సమీక్షా సమావేశం నిర్వహించారు. బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ.. వేసవిలో జంట సర్కిళ్ల పరిధిలో నేటి సరఫరా, లభ్యతను దృష్టిలో ఉంచుకొని అంతరాయం కలుగకుం డా చర్యలు చేపట్టాలని, వర్షాకాలంను దృష్టిలో ఉంచుకొని భూగర్భ డ్రైనేజీ, వరద నీటి కాలువ, మంజీరా పైపులైన్ పనులను పూర్తిచేసి ప్రజలకు అసౌకర్యం కలుగకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో జల మండలి డీజీఎంలు రాజేశ్, శ్రీకాంత్, రవీందర్ నాయక్, మేనేజర్లు రవి, శివ ప్రసాద్, మహేశ్, ఈశ్వరయ్య, రోహిణి, ఝాన్సీ, రమ్య భారతి, పూజిత పాల్గొన్నారు.

### అభివృద్ధిలో సంక్షేమ సంఘాల భాగస్వామ్యం కీలకం

దుండిగల్ /కుత్బుల్లాపూర్ : ప్రజా ప్రతినిధులకు, ప్రజలకు సంక్షేమ సంఘాలే వారధులని, కాలనీల అభివృద్ధిలో సంక్షేమ సంఘాల భాగస్వామ్యం కీలమని బీఆర్ఎస్ విప్, ఎమ్మెల్యే వివేకానంద్ అన్నారు. కుత్బుల్లాపూర్ లోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద 125 – గాజుల రామారం డివిజన్ కైలాసహిల్స్ కాలనీ నూతన వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేను కలిశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే సత్వరమే పరిష్కరించుకొనేలా తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. నూతన కమిటీ సభ్యులు కాలనీలో నెలకొని ఉన్న దోమల బెడద, రోడ్లపై మురుగునీటి ప్రవాహం వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రం అందజేయగా సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో నూతన అధ్యక్షులు కె. సందేశ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.సందీప్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర రావు, కోశాధికారి రామ సత్యనారాయణ, సంయుక్త కార్యదర్శి పి.వేణు, ఎం.మాధవ చారి, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## కోడలిపై అత్త దాడి

వెంగళరావునగర్, ఏప్రిల్ 15 : కుటుంబ కలహాల కారణంగా కోడలిపై అత్త దాడికి పాల్పడిన ఘటన మధురానగర్ పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం రహమత్‌నగర్‌లో నివాసం ఉండే షాహినాబేగం (35)కు సయ్యద్ రయిజ్‌తో 16 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి కుమారుడు (15), కుమార్తె (14) ఉన్నారు. కొన్ని రోజులుగా వీరి కుటుంబంలో కలతలు చెలరేగుతున్నాయి. దాంతో షాహినాబేగం ఈనెల 11న తన పుట్టింటికి వెళ్లగా.. పుట్టింట్లోని వారు నచ్చజెప్పడంతో ఆమె తిరిగి అత్తింటికి వచ్చింది. అయితే ఆమెను ఇంట్లోకి రానివ్వకుండా అత్త జుబేదా బేగం,మరిది ఇంతియాజ్ అడ్డుకొని ఆమెపై దాడి చేశా రు. ఈ ఘటనలో గాయపడిన బాధితురాలిని చికిత్స కోసం దవాఖానాకు తరలించారు . సోమవారం రాత్రి బాధితురాలు షాహినాబేగం పోలీసులకు ఫిర్యా దు చేశారు. ఈ మేరకు మధురానగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

**IN THE COURT OF THE HON'BLE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT, AT HYDERABAD.**
**I.A.No. 97 of 2019 in O.S.No. 2675 of 2018**
**Between:**
Madduru Subba Rao ...Petitioner/Plaintiff
**And**
Varada Sreenivasulu & Others ...Respondents/Defendants
**NOTICE**
To
**Tirumalasetty Koteswara Rao,** S/o. T.Venkat Swamy Nageswara Rao, R/o. D.No. 8-3-231/3/423, Sri Krishnanagar Colony, Yousufguda, Hyderabad, Telangana State. **...Respondent/Def.No.2**
Please take notice that the above petition vide I.A.No. 97/2019 has been posted to 24-04-2025 for your appearance at 10.30 a.m., appear in person or through your Pleader, failing which the matter will be decided in your absence.
//BY THE ORDER OF THE COURT//
**Sd/- M.RAMESH BABU,** B.Sc., B.L.,
Office at Usmansahebpet, Near Krishna-Mandiram Temple, Nellore, A.P., **Cell No. 9440275236.**

**BEFORE THE SOLE ARBITRATER/ DUPTY. REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR**
**Arbitration case No. 167 OF 2024**
**Between**
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
Annapurna and Others ...OPPONENTS
**NOTICE**
4. J. Anjaneyulu S/o. J. Sayappa, Aged: 30, years, Occ: Junior commando (Grey Hounds), El.No. 0139127, O/o. Grey Hounds, Hyderabad town and Dist.
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Mahabubnagar On **19-04-2025** at **11-30 A.M.** for your appearance in person or through an advocate, in case you failed to appear before this Hon'ble Arbitrator the claim will be decided ex-parte.
**"BY THE ORDER OF THE ARBITRATOR"**
**Mahabubnagar**
**ABDULKHADER Advocate**
**H.No.4-2-16/6/H/2/5, Ramaiah Bowli Mahabubnagar . Cell No.9849894232**